ప్రజాశక్తి
శుక్రవారం 14 జూలై 2023
5
శ్రీకాకుళం



రేపటి నుంచి టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి చేపట్టనున్న బస్సు యాత్ర ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. పార్టీ తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం 14వ తేదీ నుంచే మొదలు కావాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల షెడ్యూల్ ఒక రోజు వెనక్కి జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఈనెల 15న పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలంలోని కల్లట గ్రామంలో ప్రారంభం కానుంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొంటారని పార్టీ నేతలు చెప్తున్నారు. యాత్రలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎవరు పాల్గొంటారనేది శుక్రవారం తెలియనుంది. 16న పలాస నియోజకవర్గంలో, 17న ఇచ్ఛాపురం, 18న నరసన్నపేట, 19న శ్రీకాకుళం, 20న ఆమదాలవలస నియోజకవర్గాల్లో యాత్ర సాగనుంది.

జీడి 'మద్దతు'కు పోరుబాట

- వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకే కొనుగోళ్లు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- రైతులను చైతన్యపరిచేందుకు నేటి నుంచి జీపుజాతా
- 18న కాశీబుగ్గలో మహాధర్నా

జీడి రైతులను ప్రకృతి కరుణించినా పాలకులు దయ చూపడం లేదు. గతేడాది తుపాన్లు పెద్దగా లేవు. తెగుళ్లు, మంచు ప్రభావమూ తక్కువే. దీంతో ఈ సంవత్సరం కాస్త దిగుబడి పెరగడంతో రైతులు ఆనందపడ్డారు. ఆ సంతోషం వారిలో ఎంతోసేపు లేదు. పిక్కలను అమ్ముకునేందుకు సిద్ధమయ్యేసరికి ధర పడిపోవడంతో, వారి ఆనందం ఆవిరైపోయింది. వ్యాపారులు సిండికేట్ కావడంతో తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. మద్దతు ధర విషయంలో తమకు అన్యాయం జరుగుతుందంటూ రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వ్యాపారుల దోపిడీకి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన రైతులు మద్దతు ధరపై సమర శంఖారావం పూరించారు. రైతులను చైతన్యపరిచేందుకు ఉద్దానం ప్రాంతంలో శుక్రవారం నుంచి జీపు జాతా చేపడుతున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో మూడేళ్లుగా జీడి రైతులు దగా పడుతూనే ఉన్నారు. 2020 ఆగస్టులో జీడిపిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ పలురూపాల్లో ఆందోళనలు చేపట్టాక రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు జోక్యం చేసుకుని అధికారులు, వ్యాపారులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 80 కేజీల బస్తాను వ్యాపారులు రూ.తొమ్మిది వేలకు కొనుగోలు చేయాలని, ప్రభుత్వం రైతులకు అదనంగా రూ.వెయ్యి ఇస్తుందని వ్యాపారులను ఒప్పించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామంటూ హామీనిచ్చారు. జీడి రైతులకు డబ్బులూ ఇవ్వలేదు. ఆర్‌బికెల నుంచి పంటా కొనలేదు. ఆ తర్వాత సంవత్సరమూ ఇదే తంతు. గ్రామాల్లో ఎంతమేర జీడి బస్తాల నిల్వలు ఉన్నాయో సర్వే కూడా చేశారు. ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని రైతులకు మరోసారి మాట ఇచ్చారు. ప్రభుత్వం త్వరలో మద్దతు ధర ప్రకటిస్తుందని, అది క్వింటాకా, 80 కేజీల బస్తాకా అని ఆలోచిస్తోందంటూ రైతులను మభ్యపెట్టే ప్రకటనలు చేశారు. రెండేళ్లు గడిచినా దానిపై నోరు మెదపడం లేదు. మద్దతు ధరపై రైతులు ఈ ఏడాదీ ఆందోళనలకు దిగడంతో వ్యాపారులు, రైతులతో మొక్కుబడిగా ఒక సమావేశం నిర్వహించి ఆ తర్వాత ఆ అంశంపై మాట్లాడడమే మానేశారు. మూడేళ్లుగా ఇదే తంతు కొనసాగడంతో వ్యాపారులు తమ పని తాము కానిచ్చేస్తున్నారు. తక్కువ ధరకే పిక్కలను కొని దోపిడీ సాగించారు. 2018-19 సంవత్సరంలో 80 కేజీల బస్తా రూ.14 వేలు నుంచి రూ.15 వేలు మధ్య ధర పలకగా క్రమేణా క్షీణిస్తూ ప్రస్తుతం రూ.7,500 నుంచి రూ.ఎనిమిది వేలకు దిగజారిపోయింది.



జీపుజాతాకు సిద్ధం చేసిన వాహనం

ప్రధాన డిమాండ్లు

- 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలి. ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.
- రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు.
- జీడి పంట విస్తరణ, నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీల పునరుద్ధరణ.
- జీడి పంట ప్రాంతంలో పిక్కలు, జీడిపళ్ల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు.
- జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా రుణాలు.
- జీడి తోట అభివృద్ధికి ఎకరాకు రూ.94 వేలు చొప్పున ఉపాధి హామీ ద్వారా అందించాలి.
- జీడి పంటకు వాతావరణ బీమా అమలు.

షెడ్యూల్ ఇదీ...

కవిటిలో శుక్రవారం ఉదయం పది గంటలకు జాతా ప్రారంభం కానుంది. ఆ తర్వాత సోంపేటకు చేరుకుంటుంది. 15న ఉదయం మందస, సాయంత్రం మందస ఏజెన్సీ ప్రాంతం, 16న ఉదయం పలాస మండలంలోని ఐదు ఉద్దాన పంచాయతీల్లో పర్యటించి అక్కడ నుంచి వజ్రపుకొత్తూరు మండలం కొండపల్లి మీదుగా అంకులూరు, మెట్టూరు, గుసువల్లి, డెప్పూరు, చీపురుపల్లి, గడుపూరు, అక్కుపల్లి, పెదవంక, డోకులపాడు, పల్లిసారథి చేరుకోనుంది. 17న వజ్రపుకొత్తూరు మీదుగా నువ్వలరేవు, మంచినీళ్లపేట, హుకుంపేట, పల్లిపూరు, దున్నవానిపేట, చిన్నవల్లిపూరు, పూడి జగన్నాథపురం, రెైపాడు, అమలపాడు, యుఆర్‌కె పురం, కొత్తపేట, చిన్నఖల్లాడ, పొల్లాడ మీదుగా భావనపాడు చేరుకుంటుంది.

సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఉద్దానం ప్రాంతంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నుంచి జీపు జాతాకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో పర్యటించి రైతులను చైతన్యపరచనున్నారు. నాలుగు రోజులు పర్యటించిన అనంతరం ఈనెల 18న కాశీబుగ్గలోని సంత మైదానంలో మహా ధర్నా చేపట్టనున్నారు.

జీడి రైతుల్లో ఆగ్రహం

వ్యాపారులు, పాలకుల మోసానికి గురవుతున్న రైతుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. మద్దతు ధరపై తాడోపేడో తేల్చుకునేందుకు

వ్యాపారుల దయాదాక్షిణ్యానికి వదిలేశారు



ప్రభుత్వం జీడి రైతులపై నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోంది. మద్దతు ధర కోసం మూడు, నాలుగేళ్లుగా రైతులు ఆందోళనలు చేస్తున్నా కనీసం స్పందించడం లేదు. జీడి రైతులను వ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలి. ఆర్‌బికెల ద్వారా కొనుగోళ్లు చేపట్టాలి. లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తాం.

- కె.మోహనరావు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి

రైతులను చైతన్యపరిచేందుకే...



జీడి రైతులు పోరాటం చేస్తున్నా మద్దతు ధర ప్రకటించడం లేదు. ప్రభుత్వపరంగా కొనుగోలు చేయడం లేదు. వ్యాపారులు దీన్ని అవకాశంగా తీసుకుని సిండికేట్‌గా మారి దోపిడీకి పాల్పడుతున్నారు. కృత్రిమ మాంద్యం సృష్టించి అటు రైతులు, ఇటు కార్మికులను కష్టాలకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, వ్యాపారుల దోపిడీని వివరించేందుకే జీపు జాతా చేపడుతున్నాం.

- తెప్పల అజయ్‌కుమార్, కన్వీనర్, జీడి రైతుల సంఘం

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి పి.కె దివాన్



మాట్లాడుతున్న గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి పి.కె దివాన్ అధికారులను ఆదేశించారు. పైడిభీమవరం, రాగోలు, లింగాలవలస, ఆమదాలవలస జగనన్న లేఅవుట్లను గురువారం పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. జిల్లాలో సిమెంట్,ఇసుక ,ఇటుక నిల్వల తో ఆటు విద్యుత్, తాగునీరు సమస్యలపై ఆయన అధికార్లతో చర్చించారు. జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు శతశాతం పూర్తి కావాలన్నారు. ఇంటి నిర్మాణం పూర్తయిన వెంటనే లబ్ధిదారుడు విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా కరెంట్ మీటర్ అందిస్తోందని తెలిపారు. కాలనీల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వైరింగ్ పనులను సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు విద్యుత్‌శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేయాలని, చెల్లింపులు సకాలంలో పూర్తి చేసేందుకు వీలుంటుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సమయం తక్కువగా ఉందని, అధికారులు మరింత చొరవ చూపాలన్నారు. నిర్మాణ సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాలనీల్లోకి ప్రవేశ రోడ్లలో ముఖద్వారాలను పటిష్టంగా నిర్మించాలన్నారు. డిసెంబరు నెలాఖరుకు వీటి నిర్మాణం పూర్తి కావాలన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రయినేజీల నిర్మాణం చేపట్టి నివాసయోగ్యంగా రూపుదిద్దాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్.గణపతిరావు, ఇఇలు, డిఇఇ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

జీడి పరిశ్రమల బంద్‌కు తెర

19 నుంచి తెరుచుకోనున్న పరిశ్రమలు



సమావేశమైన జీడి వ్యాపారులు

ప్రజాశక్తి - పలాస

జీడి పరిశ్రమల బంద్‌కు తెర పడింది. ఈనెల 19 నుంచి యధావిధిగా జీడి పరిశ్రమలు తెరవనున్నట్లు వ్యాపారులు ప్రకటించారు. స్థానిక పిసిఎంఎ కార్యాలయంలో జీడి వ్యాపారులు గురువారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించారు. వ్యాపారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పలాస పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్‌లో జీడి ఉత్పత్తుల ధరలు పుంజుకుంటున్నాయని, మార్కెట్‌లో నిలదొక్కుకోగలమన్న నమ్మకం వ్యాపారుల్లో కలిగిందని చెప్పారు. జీడి పరిశ్రమలు మూతపడడంతో కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. జీడి కార్మికుల సంఘం అభ్యర్థన మేరకు ఈనెల 19 నుంచి యధావిధిగా జీడి పరిశ్రమలు తెరుస్తామని తెలిపారు. సమావేశంలో పారిశ్రామికవాడ జీడి పరిశ్రమల సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, కోశాధికారి పట్నాన రవికాంత్, సభ్యులు మల్లా భాస్కరరావు, డోకి నాగేశ్వరరావు, కొత్తకోట తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను నిలుపుదల చేయాలి

డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ధర్నా



ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ సిఫార్సు పేరుతో చేస్తున్న అక్రమ బదిలీలను తక్షణమే నిలుపుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీలకు జిల్లాలో ఏడు వేల మంది దరఖాస్తు చేసుకోగా, 4,500 మందికి బదిలీలు చేసినా కేటాయించిన స్థానాల్లో పోస్టు ఖాళీ లేకపోవడం, సాంకేతిక, ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వలేదన్నారు. బదిలీలకు ముందు సుమారు 200 మందికి ప్రభుత్వ సిఫార్సుతో బదిలీలు చేశారని, సాధారణ బదిలీలు ముగిసిన తర్వాత మరో 500 మందిని బదిలీ చేశారని చెప్పారు. దీనివల్ల మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురైందన్నారు. జిల్లాలో 20 మందికి పైగా సిఫార్సు బదిలీలకు ఉత్తర్వులు రావడం, మరో 50 మందికి పైగా ఉత్తర్వులు రావడానికి సిద్ధంగా ఉండడం మిగిలిన వారిని గందరగోళానికి గురిచేస్తున్నాయని చెప్పారు. బదిలీలు జరిగి నెల రోజులు గడిచినా ఇంతవరకు ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ నిర్ధారించలేదని తెలిపారు. చేపట్టిన సర్దుబాటు ప్రక్రియలో 137 మంది కంటే తక్కువ విద్యార్థులున్న 40 హైస్కూళ్లలో హెచ్‌ఎం పోస్టులను తొలగించారన్నారు. స్థాయి పెంచిన 15 పాఠశాలకు హెచ్‌ఎం, పిఇటి పోస్టులు కొత్తగా ఇచ్చారని, ప్లస్ టు హైస్కూళ్లలో 36 మంది పిజి టీచర్లను నియమించారని చెప్పారు. రేషనలైజేషన్ పేరుతో మూడు వేల మంది ఉపాధ్యాయులకు స్థానచలనం చేశారని తెలిపారు. దీనివల్ల చాలామంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతభత్యాలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులు మరో నెల రోజుల పాటు జీతాలు పొందలేని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే అక్రమ బదిలీలు నిలిపివేయాలని, ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎడిని కలిసి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో యుటిఎఫ్ నాయకులు వై.ఉమాశంకర్, విష్ణుమూర్తి, వాగ్దేవి తదితరులు పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానులే



మాట్లాడుతున్న సువర్ణరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా వినియోగించుకుని విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా శాశ్వత లోక్‌అదాలత్ న్యాయమూర్తి జ్ఞాన సువర్ణరాజు ఆకాంక్షించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో ప్రజా ప్రయోజన సేవల కోసం లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, న్యాయానికి ధనిక, పేద అనే తేడా ఉండదన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా సుప్రీంకోర్టు అడుగులు వేస్తోందన్నారు.

పేద, బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించటం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజన సేవల్లో ఎటువంటి సందేహం ఉన్నా శాశ్వత లోక్‌అదాలత్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. న్యాయపరమైన విజ్ఞానాన్ని అన్ని వర్గాల వారికి అందించేందుకు శాశ్వత లోక్‌అదాలత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సత్వర న్యాయం, ఉచిత న్యాయం పొందడానికి శాశ్వత లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ప్రజా ప్రయోజన సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు సంరక్షించే స్టార్ వాకర్స్ క్లబ్ కోశాధికారి బి.దేవీప్రసాద్‌ను సువర్ణరాజు అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఎస్ఇ మూర్తి

నెలాఖరుకు భవన నిర్మాణాలు పూర్తి

పంచాయతీరాజ్ ఎస్ఇ మూర్తి

ప్రజాశక్తి - పలాస, ఇచ్ఛాపురం

సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవనాలను ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ వి.ఎస్.ఎన్ మూర్తి చెప్పారు. పలాస, ఇచ్ఛాపురం మండల పరిషత్ కార్యాలయాల్లో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని మండలాల సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1839 భవనాలు అవసరం కాగా, మొదటి విడతగా 1400 భవనాలు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే 800 భవనాలు ఇప్పటికి పూర్తి చేసినట్లు తెలిపారు. భవనాలకు పెయింటింగ్, విద్యుత్ సరఫరా తదితర చిన్న చిన్న పెండింగ్ పనులు ఉన్నాయని, వాటినీ మరో రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. మరో 600 భవనాలు పలు దశల్లో ఉన్నాయని, వాటిని నెలాఖరుకు పూర్తి చేసి భవనాలను సిద్ధం చేస్తామన్నారు. ఇప్పటివరకు భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించామని చెప్పారు. సగంలో నిలిచిపోయిన భవనాలను త్వరితగతిన పనులు ప్రారంభిస్తే చేసిన పనులు సంబంధించి రెండు వారాల్లో వెంటనే డబ్బులు చెల్లించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంట్రాక్టర్ దువ్వాడ రవికుమార్ మాట్లాడుతూ ఇసుక, సిమెంట్ ప్రభుత్వం నుంచి సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో పలాస ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, ఇఇ సురేష్ కుమార్, డిఇ జి.రవిబాబు, ఎఇలు పార్వతి, నాగభూషణ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

శ్రీకాకుళం అర్బన్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి ఆదేశించారు. నగరంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు , సీనియర్ సహాయకులతో గురువారం సమీక్షా సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, ఫీవర్, ఎన్‌సిడి, లెప్రసీ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 71 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్టాప్ ప్యాట్రన్‌ను 14కు కుదిస్తూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, అందుకనుగుణంగా రేషనలైజేషన్ కావాలన్నారు. లేకుంటే అదనంగా ఉన్న ఉద్యోగులకు వర్కుఛార్ట్, జీతాల చెల్లింపునకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని తెలిపారు. గోవిందపురం, బొంతు, నవగాం, బట్టిగల్లూరు, అచ్యుతాపురం, గుప్పిడిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందికి ఇంతవరకు జీతాలు చెల్లించలేదని, ఈ సమస్యలపై ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జిల్లా ట్రెజరీ అధికారులతో మాట్లాడి సకాలంలో వారికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ లక్ష్మీతులసి, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన రీ సర్వే పూర్తి

శ్రీకాకుళం : రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రీ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భూ పరిపాలన కమిషనర్ సిద్ధార్థ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రెండో విడత రీ సర్వే పనుల్లో ఈ నెలాఖరుకు గానూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ నిధులు విడుదల చేయాలని కమిషనర్‌ను కోరారు. రెండో విడత రీ సర్వే పనుల్లో 230 గ్రామాల లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలిపారు. అందులో నేటికి 150 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. మిగులు పనులు పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఇన్‌ఛార్జి డిఆర్ఒ పి.మురళీకృష్ణ, సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు ఆర్.విజయ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై నిఘా : ఎస్‌పి

పొందూరు : గంజాయి వంటి మత్తుపదార్థాల రవాణా, విక్రయాలపై నిఘా పెంచాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక ఆదేశించారు. పొందూరు పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పొందూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గంజాయి వినియోగం తన దృష్టికి వచ్చిందన్నారు. గంజాయి విక్రయదారులతో పాటు తీసుకునే వారిని ఉపేక్షించవద్దని ఎస్ఐ లక్ష్మణరావుకు సూచించారు. గంజాయి విక్రయదారులపై కేసులు నమోదు చేయడంతో పాటు వినియోగించే వారిలో విద్యార్థులు ఉంటే ఆ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసి కౌన్సెలింగ్ చేయాలన్నారు. రాత్రివేళల్లో పాడుపడిన భవనాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. కళాశాలలు, పాఠశాలల పరిసరాల్లో ఆకతాయిలను అరికట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశీలిస్తున్న ఎస్‌పి రాధిక

భూ సర్వే డ్రోన్ మిస్సింగ్

రెండు రోజులుగా గాలిస్తున్న రెవెన్యూ, సర్వే అధికారులు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షలో భాగంగా చేపడుతున్న సమగ్ర భూ సర్వేలో ఫ్లై డ్రోన్ కనిపించకుండా పోయింది. మండలంలోని బెండి పంచాయతీలో ఈనెల 12వ తేదీన డ్రోన్ పైలట్ ఉర్లాన రామారావు సర్వేలో భాగంగా బెండి కొండ సమీపంలో డ్రోన్‌ను ఎగురవేశారు. డ్రోన్ ఎగురుతూ చాలా చిత్రాలను సేకరించి నేలపై ఉన్న క్యూ బేస్ మోడెంకు సమాచారాన్ని పంపించింది. మొత్తం 84 వ్యూ పాయింట్స్‌కు 74 వ్యూ పాయింట్స్ పూర్తి చేసుకుని 75 వ్యూ పాయింట్ వరకు ఎగిరిన డ్రోన్ తిరిగి గమ్య స్థానానికి చేరు కోలేదు. మధ్యాహ్నం 1.37 గంటలకు డ్రోన్ నుంచి క్యూ బేస్ మోడెమ్‌కు కమ్యూనికేషన్ నిలిచిపోవడంతో డ్రోన్ కుప్పకూలిందని సర్వే అధికారులు భావించి ఆందోళనకు గురయ్యారు. డ్రోన్ విలువ సుమారు రూ.28 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. డ్రోన్ కనిపించకుండా పోయిన ప్రాంతాన్ని అధికారులు చేరుకుని వెతికినా ఆ ప్రాంతంలో కనిపించడం లేదని తహశీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ఎవరికైనా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.



డ్రోన్‌ను వెతుకుతున్న సిబ్బంది

మత్స్యకారులను మోసం చేశారు

మాజీ మంత్రి కె.రవీంద్రబాబు



మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్రబాబు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంచుతామని, ఎస్‌టి జాబితాలో చేరుస్తామని నమ్మబలికి గత ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్న ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు వారిని మోసం చేశారని మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు విమర్శించారు. వారి మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో మత్స్యకార ఎస్‌టి సాధన సమితి ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన మత్స్యకార మహాసభలో ఆయన మాట్లాడారు. గతంలో జిల్లా కేంద్రంలో మత్స్యకారులు ఎస్‌టి జాబితాలో చేర్చాలని 76 రోజుల పాటు నిరసన దీక్ష చేపట్టినప్పుడు, అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని ధర్మాన, సీదిరి హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. మత్స్యకారుల ఓట్లతో గద్దెనెక్కిన వీరిద్దరికీ మంత్రి పదవులు వచ్చాయి తప్ప మత్స్యకారుల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని విమర్శించారు. మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ముఖ్యమంత్రి భజన, ప్రత్యర్థులను తిట్టడం తప్ప మత్స్యకారుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. జిల్లా మంత్రిగా ఉండీ ఒక్క హార్బర్ తెచ్చుకోలేని పదవి ఎందుకని ధ్వజమెత్తారు. టిడిపి హయాంలో జిల్లాలో భావనపాడు పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు తెచ్చి నోటిఫికేషన్ ఇస్తే, పనులు చేపట్టకుండా అడ్డుపడిన వైసిపి అధికారంలోకొచ్చిన నాలుగేళ్ల తర్వాత శంకుస్థాపన చేశారని విమర్శించారు. సమావేశంలో మత్స్యకార సంఘాల నాయకులు చింతపల్లి సూర్యనారాయణ, చీకటి శ్రీరాములు, కేశవ రాంబాబు, కొమర కమల, బుర్రాప్రసాద్, మైలపల్లి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం


పొందూరు : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న స్పీకర్‌ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రంలో అర్హత కలిగిన చివరి లబ్ధిదారునివరకూ సంక్షేమ పథకాలను అందజేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్‌ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని మొదలవలసలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పలు సమస్యలను గుర్తించామని అన్నారు. వాటిని పూర్తిగా పరిష్కరించేందుకే ఈ జగనన్న సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్రంలో నిష్పక్షపాతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్న వాలంటీర్లపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం బొడ్డేపల్లి సర్పంచ్‌ ప్రతినిధి గ్రామంలో విద్యుత్‌ సమస్య ఉందనిచ దానిని పరిష్కరించాలని కోరారు. అలాగే రెల్లిగెడ్డ ద్వారా పొలాలకు అవసరమైన సాగునీరు లభించకపోవడంతో మొదలవలసతో పాటు పరిసర గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు. అనంతరం అనంతరం 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి కృష్ణారావు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, పిఎసిఎస్‌ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్‌ బాడాన సునీల్‌కుమార్‌, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌ కుమార్‌, సర్పంచ్‌ ప్రతినిధి నవ్య, బొడ్డేపల్లి సర్పంచ్‌ శ్రీవల్లి, ఎంపిపి ప్రతినిధి వండాన సూరపనాయుడు పాల్గొన్నారు.

పలాస : సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు జగనన్న సురక్ష ఒక వరమని పిఎసిఎస్‌ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్లలో జగనన్న సురక్షను నిర్వహించారు. అనంతరం 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్‌.రమేష్‌ నాయుడు, డిటి లక్ష్మీనారాయణ, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, మండల ఎఒ పొలారావు, ఎఇఒ పాపారావు, సర్పంచ్‌ బాడాన పుష్ప, ఎంపిటిసి రవణమ్మ, ఎంపిటిసి మాజీ సభ్యులు దంతం వైకుంఠరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో...

సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే జగన్‌ లక్ష్యమని మున్సిపల్‌ చైర్మన్‌ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డు, స్థానిక ప్రభుత్వాస్పత్రి సమీపంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ప్రత్యేక అధికారి పోతనపల్లి చంద్రశేఖర్‌, కమిషనర్‌ నాగేంద్రకుమార్‌, టిపిఒ సీతారాం, కౌన్సిలర్లు ఎస్‌.గీత, బెల్లాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని కొత్తపేటలో సర్పంచ్‌ అంబటి శ్రీను ఆధ్వర్యాన నిర్వహించిన జనగన్న సురక్షలో జిల్లా పరిషత్‌ వైస్‌ చైర్మన్‌ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్‌ అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు పుక్కల్ల గురయ్యినాయుడు, ఎంపిటిసి గుంటు మాకయ్య, సుర్పంచ్‌లు దున్న రత్నంబాలరాజు, అట్టాడ గోపి, చింత రాజు, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, డిటి గిరిరాజు పాల్గొన్నారు.

నందిగాం : మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపిడిఒ జి.శివప్రసాద్‌ ఆధ్వర్యాన నిర్వహించిన జనగన్న సురక్షలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్‌ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, వైస్‌ ఎంపిపి ఆర్‌.లక్ష్మీకాంతం, మండల పరిషత్‌ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్‌, సర్పంచ్‌లు మడపాల సంజీవరావు, దట్టి తనూజ, ఇఒపిఆర్‌డి రాజారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని బాణాపురంలో సర్పంచ్‌ పెద్దింటి చంద్రరావు ఆధ్వర్యాన నిర్వహించిన జగనన్న సురక్షలో వైస్‌ ఎంపిపి ఎస్‌.ఆదినాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎఒ దాణకర్ణుడు, ఎంఇఒ దేవేందరరావు, సర్పంచ్‌లు ఎస్‌.గౌరీస్‌, ఎస్‌.రంగారావు, ఎంపిటిసి ఎస్‌.రవికుమార్‌ పాల్గొన్నారు.

జలుమూరు: మండలంలోని తలతరియ, సుబ్రహ్మణ్యపురం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య, జలుమూరు ఎంపిపి వాన గోపి పాల్గొని 11 రకాల ధ్రుపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్‌ కనుసు సీతారాం, వైస్‌ ఎంపిపి తంగి మురళీకృష్ణ, తహశీల్దార్‌ బి.సత్యం, ఎంపిడిఒ ఎల్‌.వి.అప్పారావు, డిటి పి.శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : మండలంలోని చీపుర్లపాడు సచివాలయంలో ఎంపిటిసి బొడ్డు అప్పన్న, సర్పంచ్‌ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి ఆధ్వర్యాన నిర్వహించిన జగనన్న సురక్షలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి పాల్గొన్నారు. అర్హులైన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, దుక్క రోజా, ఇఒపిఆర్‌డి చైతన్య, కార్యదర్శి బి.సురేష్‌ పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని పెదలింగాలవలసలో నిర్వహించిన జగనన్న సురక్షలో తహశీల్దార్‌ సాధు దిలీప్‌చక్రవర్తి పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వి.విశ్వేశ్వరరావు, కార్యదర్శి మడ్డి రమణ, సీనియర్‌ సహాయకులు రత్నకుమార్‌, విఆర్‌ఒ కిరణ్మయి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని బాలకృష్ణాపురం, బెల్లుపడ సచివాలయాల్లో నిర్వహించిన జనగన్న సురక్షలో జెడ్‌పి చైర్‌పర్సన్‌ పిరియా విజయ పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్‌ చైర్మన్‌ దుక్క లోకేశ్వరరావు, జెసిఎస్‌ అధ్యక్షులు ఎ.పురుషోత్తంరెడ్డి, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్‌ రమేష్‌, డిటి గురుప్రసాద్‌ పాల్గొన్నారు.

బెంతు ఒరియాలు బహిష్కరణ

మున్సిపాలిటీ పరిధిలో రత్తకన్నలో బెంతు ఒరియాలు జగనన్న సురక్షను బహిష్కరణ చేశారు. గతకొంత కాలంగా బెంతు ఒరియాలను ఎస్‌సిలో చేర్పించమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారని, తరువాత మరిచిపోతున్నారని వాపోయారు. ఈ గ్రామంలో 150 మంది వరకు బెంతు ఒరియాలు ఉన్నారు.


పలాస : మాట్లాడుతున్న వెంకటరావు చిట్టి

టెక్కలి రూరల్ : మండలంలోని బిర్లంగి సచివాలయం వద్ద నిర్వహించిన జనగన్న సురక్షలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ హెచ్‌.వి.రమణమూర్తి, సురక్ష స్పెషల్‌ అధికారి డాక్టర్‌ జి.గురునాథ, డిటి ఎస్‌.రవికుమార్‌, ఎపిఒ బగాది ప్రసాదరావు, కార్యదర్శి రాంకుమార్‌, సర్పంచ్‌ సనపల మౌనం, ఎంపిటిసి బెంది దేవాయవాణి పాల్గొన్నారు.

రణస్థలం : మండలంలోని కోటపాలెంలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని కొరగాం, ఓ.వి.పేట గ్రామాల్లో నిర్వహించిన జనగన్న సురక్షలో జెడ్‌పిటిసి బి.రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్‌ ఖండాపు గోవిందరావు, వైస్‌ ఎంపిపిలు కరణం కృష్ణమూర్తి నాయుడు, బుడుమూరు సూర్యారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు సువరపు ఉదయ్‌ కుమార్‌, సర్పంచ్‌లు శ్రీరామ్మూర్తి, బొడ్డేపల్లి వెంకట సత్యనారాయణ, ఎం.అమ్మాజమ్మ, రాంబాబు, ప్రత్యేకాహ్వానితులు నాగేశ్వరరావు, ఎంపిడిఒ ఎం.రవీంద్రబాబు, తహశీల్దార్‌ సనపల వెంకట రమణారావు, పంచాయతీరాజ్‌ విస్తరణ అధికారి వుఇరటి శ్రీనివాస్‌, మండలం ఎఒ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

జి.సిగడాం : మండలంలోని పున్నాం, డి.ఎల్‌.వలస సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎంపిడిఒ కె.నిశ్చల పాల్గొని ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఫోక్‌ కల్చరల్‌ డైరెక్టర్‌ మామిడి బలరాం, సచివాలయ కన్వీనర్‌ ఆదిత్య రాజు, టి.పార్యద్వేశం, కె.జానికిరామ్‌, ఆర్‌.లక్షణ, సర్పంచ్‌ శ్రీను, కన్వీనర్‌ కుమరాపు శ్రీను, ఎంపిటిసి రమేష్‌, డిటి ఎస్‌.నిర్మల, ఆర్‌డబ్ల్యుఎస్‌ ఎఇ భాగ్యలక్ష్మి, కార్యదర్శి వెంకటనాయుడు, ఎ.శివ పాల్గొన్నారు.


కేక్‌ కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- రణస్థలం

ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌ కుమార్‌ పుట్టిన రోజు వేడుకలు స్థానిక సూర్య పబ్లిక్‌ స్కూల్‌ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మధ్య కోలాహలంగా నిర్వహించారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల కోలాహలం మధ్య ఎమ్మెల్యే కేక్‌ను కట్‌ చేశారు. ముదుగా బైపాస్‌ నుంచి పైడిభీమవరం, అక్కడ నుంచి రణస్థలం సభాస్థలి వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. క్రికెట్‌ మ్యాచ్‌ విజేతలకు సీల్డ్‌, నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, పిఎసిఎస్‌ చైర్మన్లు, కార్పొరేషన్‌ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, గ్రామ సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

జన్నసాయి రోడ్డు పరిశీలన


పరిశీలిస్తున్న పిఒ కల్పనాకుమారి

పలాస: మండలంలోని లొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న జన్నసాయి గ్రామ రోడ్డును పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి గురువారం పరిశీలించారు. లొత్తూరు సర్పంచ్‌ ప్రతినిధి సవర సీమాన్‌ జన్నసాయి గ్రామానికి రోడ్డు లేకపోవడంతో గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు మంజూరు చేయాలని గతంలో పిఒకు వినతిపత్రం అందజేశారు. దీంతో ఆమె స్పందించి గ్రామానికి వెళ్లి రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ లొత్తురు బిటి రోడ్డు నుంచి జన్నసాయి మీదుగా హల్దీగాం వరకు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకొంటామని హామీఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే తయారు చేయాలని డిఇ శ్రీనివాసరావుకు ఆదేశించారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

సబ్‌ కలెక్టర్‌ రాహుల్‌కుమార్‌ రెడ్డి


రికార్డులను పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్‌ రెడ్డి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్‌

టెక్కలి జిల్లా ప్రభుత్వాస్పత్రిని సబ్‌ కలెక్టర్‌ టి.రాహుల్‌ కుమార్‌ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో పనిచేసిన డాక్టర్లు టెక్కలిలో ప్రయివేటు క్లినిక్‌లో ఉండకూడదని, కనిపిస్తే తక్షణమే చర్యలు చేపడుతామని హెచ్చరించారు. డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించాలన్నారు. 9 నుంచి 4 వరకు ఉండాలని ఆస్పత్రిలో ఉండాలని సూపరింటెండెంట్‌ బొడ్డేపల్లి సూర్యారావుకు ఆదేశించారు. అటెండెన్స్‌ రిజిష్టర్‌ను పరిశీలించి రిజిష్టర్‌లో ఉన్న అవకతవకలు కనిపించడంతో మండిపడ్డారు. ప్రతి వార్డూ క్షుణ్ణంగా పరిశీలించారు. మందుల స్టోర్‌ను పరిశీలించి పంపిణీలో అవకతవకలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐడ్రాప్స్‌ 150 వరకు కనిపించడం లేదని, వెంటనే స్టోర్‌ సూపర్‌వైజర్‌ జీతం నుంచి రికవరీ చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. డేటా ఎంటర్‌ ఆపరేటర్‌ ఎందుకు లేరని అడిగి తెలుసుకున్నారు. 44 మంది స్టాఫ్‌నర్సులకు 22 మందే ఉన్నారని, మిగతా వారిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ సబ్‌ కలెక్టర్‌కు వివరించారు. గర్భిణులకు, రోగులకు అందుతున్న సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు తహశీల్దార్‌ ప్రవళ్లికాప్రియ ఉన్నారు.

శివారు భూములకు సాగునీరందించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

వంశధార ఎడమ కాలువ చివరి భూములకు ఈ ఏడాది ఖరీఫ్‌ పంటకు సాగునీరు అందించాలని సిపిఎం మండల కన్వీనర్‌ ఎన్‌.మోహనరావు, సీనియర్‌ నాయకులు బి.ఆనందరావు, కవిటి బాలరాజు ప్రభుత్వానికి డిమాండ్‌ చేశారు. వంశధార ఎడమ కాలువని పలాస నుంచి కనితివూరు వరకు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువ మొత్తం గుర్రపు డెక్క, రెల్లి గడ్డితో మూసికుపోయిందని అన్నారు. రెండు నెలలు క్రితం ఈ కాలువులో పూడికతీసి గట్టు ఎత్తు పెంచాలన్నారు. కాలువలో పనులు చేపట్టకుండా చివరి భూములకు నీరు అందిస్తామని చెప్పే అధికారుల మాటలకు, ఆచరణకు పొంతన లేకుండా పోయిందన్నారు. రైతు ప్రభుత్వమని చెప్పే పాలకులకు, మంత్రులకు వారి బాధలు పట్టడం లేదని ఎద్దేవా చేశారు. చివరి భూములకు నీరు రావాలంటే 2,400 క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది శివారు భూములకు సాగునీరు ఇవ్వకపోతే రైతు ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.


కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

జనసేన నాయకుల ధర్నా


రామ్మోహనరావును అరెస్టు చేస్తున్న పోలీసులు

ఆమదాలవలస: జనసేన అధినేత పవన్‌ కళ్యాణ్‌ను విమర్శించే నైతిక హక్కు శాసనసభ స్పీకర్‌ తమ్మినేని సీతారాంకు లేదని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు అన్నారు. పట్టణంలోని పూజారిపేటలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నుంచి వన్‌ లక్ష్మీనగర్‌ కూడలి వరకు జన సైనికులతో గురువారం ర్యాలీ నిర్వహించారు. హలో ఎపి బై బై జగన్‌, హలో ఎపి వెల్‌కమ్‌ పవన్‌ అంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పేడాడ రామ్మోహనరావును అరెస్టు చేశారు. దీంతో జనసేన కార్యకర్తలు అడ్డు తగలడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకుంది. అనంతరం పూచీకట్టులపై విడులైన మాట్లాడారు. వాలంటీర్లకు రూ.5 వేలు గౌరవ వేతనం ఇస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. అనంతరం పవన్‌ కళ్యాణ్‌ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్‌, కొంచాడ సూర్యడు, రమణ, అప్పలరాజు, రాంబాబు, కొటేష్‌, పణికుమార్‌, చింతాడ మౌళి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చౌదరి సత్యనారాయణ


సత్యనారాయణ విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న ధనలక్ష్మి, తదితరులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్‌

నిరాడంబర జీవనం అలవాటుగా మార్చుకున్న స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే చౌదరి సత్యనారాయణ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్‌ మాజీ చైర్‌పర్సన్‌ చౌదరి ధనలక్ష్మి అన్నారు. చౌదరి సత్యన్నారాయణ జయంతి సందర్భంగా నగరంలోని సింహద్వారం, శాంతినగర్‌ కాలనీలోని గాంధీ స్మారక మందిరంలో ఆయన విగ్రహాలకు కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ మాట్లాడుతూ 1926లో గాంధీజీ ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు చేపట్టిన యాత్రలో బొంతలకోడూరు, తిలారు, సారవకోట తదితర ప్రాంతాల్లో పుల్లెల శ్యామసుందరరావు, గౌతు లచ్చన్నతో కలిసి పర్యటించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్‌ జిల్లా అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్‌, చౌదరి సతీష్‌, తాండ్ర సునీల్‌, బగాది కిషోర్‌. చౌదరి అవినాష్‌. బొడ్డేపల్లి రవి, జోషి, గౌరీ, బిర్లంగి రామ్మోహన్‌, నటుకుల మోహన్‌, జామి భీమశంకర్‌, బాడాన దేవభూషణరావు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ ఐటికి విద్యార్థుల ఎంపిక


నౌపడ : స్వీట్లు తినిపిస్తున్న ఉపాధ్యాయులు

నౌపడ : సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్‌ ప్రభుత్వం ఉన్నత పాఠశాల నుంచి ట్రిబుల్‌ ఐటీకి ముగ్గురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య తెలిపారు. సాధన ప్రియ నూజివీడులో, కింజరాపు కావ్యశ్రీ, కొన్న చాందిని శ్రీకాకుళం ట్రిబుల్‌ ఐటిల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు. వీరికి ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవ ఒడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు అభినందనలు తెలిపారు.

కవిటి: ట్రిపుల్‌ ఐటీ ఫలితాల విడుదలలో మండలంలోని సహాలాల పుట్టుగ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్టు ఉపాధ్యాయుడు బందావన్‌ దొలై తెలిపారు. పాఠశాలకు చెందిన పరిమి గీతాంజలి ప్రధాన్‌, సారంగి ఇందు ట్రిపుల్‌ ఐటీకి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ అభినందనలు తెలిపింది.

మండలంలోని సహాలాలపుట్టుగ, బొరివంక జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలల నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సహలాలపుట్టుగ పాఠశాలకు చెందిన పరిమి గీతాంజలి ప్రధాన్‌, సారంగి ఇందు, బొరివంక పాఠశాల నుంచి సనపల రాఘవి, పొందల రోచర్మయి, బడగల శ్రీచరణ్‌, కొర్రాయి భవాని ట్రిపుల్‌ ఐటీకి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

వజ్రపుకొత్తూరు : గోవిందపురం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థి దట్టి హర్షవర్ధన్‌ ట్రిబుల్‌ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు తెలిపారు. గురువారం విడుదలైన ఫలితాల్లో హర్షవర్ధన్‌కు నూజివీడు క్యాంపస్‌కు ప్రవేశం లభించిందన్నారు. పదో తరగతి పరీక్షల్లో 580 మార్కులు సాధించి మండలంలోని ప్రథముడిగా నిలిచారని అన్నారు. ఉపాధ్యాయులు ఉమారావు, జి.లక్ష్మణరావు, దిల్లేశ్వరరావు, నాగరాజులు అభినందించారు.


పొందూరు : ఎంపికైన పిల్లలవలస విద్యార్థులు

పొందూరు: మండలంలోని పిల్లలవలస, కింతలి, తాడివలస జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ట్రిపుల్‌ ఐటికి ఎంపికయ్యారు. పిల్లలవలస జెడ్‌పి పాఠశాలకు చెందిన గురుగుబెల్లి సౌమ్య, సూర నీరజ, పేడాడ గాయత్రిలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సుగ్గ కాసులుబాబు తెలిపారు. అలాగే కింతలి జెడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి బెండి హారిక, నిద్రబంగి శ్వేత, కిల్లి జీవిత, గురుగుబెల్లి పుష్పలత, రెల్ల తనూజలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు తెలిపారు. అలాగే తాడివలస జెడ్‌పి పాఠశాల నుంచి తమ్మినైన హరీష్‌, దొండపాటి రోహిణిలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య తెలిపారు.

జి.సిగడాం : ట్రిబుల్‌ ఐటీ ఫలితాల్లో ఎపి మోడల్‌ స్కూల్‌కు చెందిన పొగిరి ఇందుమతి నూజివీడు, కాలేపు మోక్షశ్రీ, కంచుదేవి శ్రీకాకుళం, అలజంగి వసంత కుమారి ఒంగోలుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్‌ లంక అన్నా శామ్యూల్‌ తెలిపారు.

కంచిలి : ట్రిబుల్‌ ఐటీ ఫలితాల్లో మండలానికి చెందిన 13 మంది విద్యార్థులు తమ సత్తా చాటారు. మండలంలోని ఎమ్మెస్‌ పల్లి మోడల్‌ స్కూల్‌కి చెందిన గుజ్జు ధనలక్ష్మి, గేదెల నందిని, పైల చాందిని, శిరీష పండ, వి.సుప్రియ, రూప్తి రాణిపాని గ్రాహి, బతకల మోహనరావు, డి.జి.పురానికి చెందిన కె.శృతి, బి.పవన్‌, పెద్దశ్రీరాంపురానికి చెందిన మార్పు సంధ్య, ముండల పాఠశాలకు చెందిన శృతి బెహరా, దీపిక బెహరా, జలంత్రకోట పాఠశాలకు చెందిన స్నేహ ఎంపికయ్యారు. వీరికి ఎంఇఒ ఎం.శివరాం ప్రసాద్‌, ఆయా ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

మెళియాపుట్టి : మండలంలో ఎనిమిది మంది విద్యార్థులు ట్రిబుల్‌ ఐటీకి ఎంపికయ్యారు. చాపర ఉన్నత పాఠశాలకు చెందిన చాప కేశవ వర్థిని, జాడుపల్లి పాఠశాలకు చెందిన తాడేల జోత్స్న, పెద్దపద్మాపురానికి చెందిన సోనియా పాత్రో, గొప్పిలి ఉన్నత పాఠశాలకు చెందిన కర్జీ మనోజ్‌, నేలబొంతు ఆశ్రమ పాఠశాలకు చెందిన పి.నందిని, పెద్దమడి ఆశ్రమ పాఠశాలకు చెందిన గేదెల నిఖిత, సవర అను, సవర శిరీష ఎంపికయ్యారు. ఎంఇఒ ఎస్‌.దేవేంద్రరరావు అభినందించారు.


నౌపడ : మాక్‌డ్రిల్‌ నిర్వహిస్తున్న సిఐ దేవుళ్లు

తీర ప్రాంత రక్షణకు మాక్‌డ్రిల్‌

ప్రజాశక్తి- నౌపడ, వజ్రపుకొత్తూరు

దేశ తీర ప్రాంత రక్షణలో భాగంగా రెండు రోజులుగా భావనపాడు మెరైన్‌ సిఐ దేవుళ్లు ఆధ్వర్యాన సాగర్‌ కవచ్‌-23 పేరుతో మాక్డ్రిల్‌ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఏటా ఇండియన్‌ నేవీ, ఆక్టోపస్‌, సిఐఎస్‌ఎఫ్‌, ఇండియన్‌ కోస్ట్‌గార్డ్‌, ఎపి మెరైన్‌ పోలీస్‌, మత్స్యశాఖ, ఎపి పోలీసులు, అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా కోస్టల్‌ ఎక్సర్సైజ్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా మూలపేట పోర్టు ప్రాంతం, భావనపాడు తీర ప్రాంతంలో స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. చొరబాటుదారులు, అపరిచిత వ్యక్తులు సంచారాన్ని గుర్తించడం, విదేశీ బోట్లపై నిఘా పెట్టామని అన్నారు.

వజ్రపుకొత్తూరు మండలం గురువారం దేవునాల్తడ కూడలిలో సిబ్బంది చేపడుతున్న సాగర్‌ కవచ్‌ రక్షణ కార్యక్రమాన్ని సిఐ పర్యవేక్షించారు. తీర ప్రాంత రక్షణలో పోలీసులకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సూర్యచంద్రరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్‌

నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్‌ సూర్య చంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బదిలీల నేపథ్యంలో ఆయన్ను ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఈయనను నియమించింది. పాతపట్నం డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆయనను శ్రీకాకుళం మహిళా కళాశాలకు బదిలీ చేశారు. శ్రీకాకుళం కళాశాలలో ప్రిన్సిపాల్‌గా ఉన్న కె.శ్రీరాములు పాతపట్నం డిగ్రీ కళాశాలకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కళాశాల నాక్‌ గ్రేడ్‌ లో ఉందని, మరింత నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులను సమకూర్చుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. విద్యా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పరిశోధన, మౌలిక మార్పులను తీసుకొస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను పూర్వ ప్రిన్సిపాల్‌ జ్యోతిఫ్రెడరిక్‌, ప్రభుత్వ కాలేజెస్‌ అసోసియేషన్‌ ప్రతినిధి బృందం డాక్టర్‌ కె.చంద్రపతిరావు, డాక్టర్‌ పైడితల్లి, రామకృష్ణ, పోలినాయుడు, డాక్టర్‌ శశిభూషణ్‌, చిన్నారావు అభినందించారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యాపకులు


పురంధేశ్వరికి సన్మానం


పుష్పగుచ్ఛం అందజేస్తున్న 'ఎన్‌ఇఆర్‌'

రణస్థలం రూరల్‌: రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేసేందుకు విచ్చేసిన దగ్గుబాటి పురంధేశ్వరికి విజయవాడలో గన్నవరం ఎయిర్‌పోర్టులో ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్‌ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్‌ఇఆర్‌) గురువారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టిఆర్‌ కాలనీ దగ్గర సమావేశ మందిరానికి పార్టీ నాయకులతో కలిసి ప్రమాణ స్వీకారంలో పాల్గొని ఆమెకు దుశ్శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

మరీ ఇంత నిర్లక్ష్యమా?

సమాచారం లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్‌ నిలుపుదల


అంధకారంలో ఉన్న కవిటి

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని విద్యుత్‌శాఖ తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు దఫాలు అటు ప్రజలు, ఇటు మండల సమావేశాల్లో కవిటి ఎఇ పనితీరుపై ఫిర్యాదులొచ్చాయి. గురువారం ఉదయం 8 నుంచి రాత్రి వరకు ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్‌ సరఫరా నిలిపివేశారు. కవిటి టౌన్‌ ఫీడర్‌ పరిధిలోని కొన్ని వేల మంది వినియగదారులతో పాటు టిఫిన్‌ సెంటర్లు, రైస్‌ మిల్లులు, షా మిల్లు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారు. దీనిపై కవిటి లైన్‌మేన్‌ రామును సంప్రదించగా... విద్యుత్‌ స్తంభాలు తొలగించడంలో భాగంగా విద్యుత్‌ సరఫరా నిలిపివేశామని తెలిపారు. ఇక ప్రజలకు సమాచారం అందించడం అనేది ఎఇ పరిధిలోని విషయమని తెలిపారు. అయితే కవిటి ఎఇ తీరుపై ఇటీవల కాలంలో మండలంలోని అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అత్యవసర సమయాల్లో కూడా ఫోన్‌ చేసినా స్పందించకపోవడం, ముఖ్యమైన అంశాలపై కూడా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీన్ని నిజం చేస్తూ గురువారం మరోసారి సమాచారం లేకుండా విద్యుత్‌ నిలిపివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చాలా నష్టం వాటిల్లింది

ముందస్తు సమాచారం లేకుండానే ఉదయం 8 గంటల లోపలే విద్యుత్‌ సరఫరా నిలిపివేశారు. నా సామిల్లులో చాలామంది కర్రలు కోయాల్సి ఉంది. విద్యుత్‌ ఉండదని తెలిస్తే వేకువజాము నుంచే పనిచేసి ఉండేవాడిని. విద్యుత్‌ లేకపోవడంతో చాలా నష్టం వాటిల్లింది. టౌన్‌ పరిధిలో జనాలకు కనీసం తాగేందుకు నీరుకూడా ఈరోజు లేదు. ఈ విషయమే కాదు ప్రస్తుతం మండలంలోని విద్యుత్‌ అధికారుల పరిస్థితి బాగులేదు.

- బెందాళం నారాయణమూర్తి
సామిల్లు యజమాని, కవిటి

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



ప్రసాద్‌ (ఫైల్‌)

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పాత్రపురానికి చెందిన మెట్ట ప్రసాద్‌ (60) గురువారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు, బారువ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రసాద్‌ పలాస ఐటిఐలో పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చెందారు. అప్పటి నుంచి తన పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గురువారం ఉదయం పంట పొలంలో నారుమడికి నీరు పెట్టేందుకు వెళ్లగా మోటారు వేశారు. అప్పటికే మోటారుకు విద్యుత్‌ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇటీవల విద్యుత్‌ పంపు వద్ద సమస్య రావడంతో మరమ్మతులు కూడా చేయించారు. మోటారు పంపు ఆన్‌ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న బారువ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు. మృతుడికి భార్య మీన, కుమారుడు సిద్ధు, కుమార్తె వందన ఉన్నారు. కుమార్తె ఎంబిబిఎస్‌ చదువుతుంది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పాము కాటుతో...

మెళియాపుట్టి : మండలంలోని చీపురుపల్లికి చెందిన నందిగాం దాలమ్మ (56) పాటుకాటుకు గురైంది. తన ఇంటి పెరటిలో దేవుడి పూజ కోసం పూలను ఏరుతుండగా పాముకాటుకు గురైంది. వైద్యం నిమిత్తం కుటుంబీకులు కరజాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా... మార్గంమధ్యలో తరలిస్తుండగా మృతి చెందింది. మృతురాలికి భర్త, ప్లెయిన ఇద్దరు కుమారులు ఉన్నారు.


నిందితులను ప్రవేశపెట్టిన డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి

చోరీ కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని రాజగోపాలపురం సమీపంలో ఉన్న అమ్మిరెడ్డి క్వారీలో ఈ నెల 10 అర్ధరాత్రి వ్యాచ్‌మేన్‌ను తీవ్రంగా గాయపరిచి రూ.1.40 లక్షలు దొంగతనానికి పాల్పడిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌ స్టేషన్‌ ఆవరణలో నిందితులను విలేకరుల ముందు గురువారం ప్రవేశపెట్టారు. ఒడిశా రాష్ట్ర గుసానికి చెందిన సవర శామ్యూల్‌, రంగారావు (అరకభద్ర), జయరాం (రొంపా), జలుమూరు వాసు, జలుమూరు సురేష్‌, మందస మడలం, సొండుపూడికు చెందిన వారిని తెలిపారు. చోరీకి గురైన వెంటనే క్రైమ్‌ టీం రంగంలోకి దిగి 24 గంటల్లో పట్టుకున్నారని చెప్పారు. శ్రీకాకుళానికి చెందిన ఎస్‌ఐ గాపూర్‌ పరివేక్షణలో నిందితులను ముందస్తు సమాచారం మేరకు అదుపులో తీసుకున్నామని వెల్లడించారు. వారి వద్ద నుంచి అపహరణకు గురైన నగదుతో పాటు నిందితుల నుంచి చోరీకు ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన క్రైమ్‌ టీం సిబ్బంది ఎస్‌ఐ గాపూర్‌, క్రైమ్‌ టీం శ్యామ్‌, త్రినాథ, నీలకంఠం, రామ్‌ శంకర్‌లకు రివార్డులు ఇచ్చి ప్రోత్సహించారు.

జూదరుల అరెస్టు

నౌపడ: నౌపడ గ్రామ శివారులో పేకాడుతూ పట్టుబడిన కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు నౌపడ ఎస్‌ఐ కిషోర్‌ వర్మ తెలిపారు. కొద్ది రోజులుగా పేకాట స్థావరాలపై నిఘా పెట్టామన్నారు. వచ్చిన సమాచారం మేరకు గురువారం పేకాట శిబిరంపై దాడి చేసి నౌపడకు చెందిన ఆరుగురిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీరి వద్ద రూ.3260 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న స్పీకర్ సీతారాం

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమ పాలన సిఎం జగన్మోహన్‌రెడ్డి సర్కారుతోనే సాధ్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని సీతారామనగర్, చిన్నబజార్, వినాయక నగర్‌ల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ నాలుగేళ్ల కాలంలో లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుస్థిరంగా, సుభిక్షంగా ఉంచే శక్తి ఒక్క జగన్‌కే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బొడ్డేపల్లి అజంతకుమారి, మావిడి రమేష్, సాధు చిరంజీవి, కూన రామకృష్ణ, పొడుగు శ్రీను, అనిల్ రవికాంత్, విజయ్ పాల్గొన్నారు.

దళితుల పక్షపాతి జగన్

శ్రీకాకుళం అర్బన్ : సిఎం జగన్మోహన్‌రెడ్డి దళిత పక్షపాతిగా పాలన అందిస్తున్నారని, అందులో భాగంగా క్యాబినెట్‌లో దళితుల ప్రయోజనాలను కాపాడుతున్నారని వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు పొన్నాడ రుషి అన్నారు. నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. భూమి లేని నిరుపేద దళిత కుటుంబాలకు 1954 నుంచి దఫదఫాలుగా ప్రభుత్వం ఇచ్చిన భూములు అసైన్డ్ భూముల జాబితాలోనే ఏళ్ల తరబడి ఉన్నాయని, వాటిపై క్రయవిక్రయాలకు ఇంత వరకు దళితులకు వీలు లేకుండాపోందని అన్నారు. ఆ భూములను క్రమబద్ధీకరిస్తూ క్రయవిక్రయాలకు వీలుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించడం ఆనందదాయకమన్నారు. అలాగే దళితవాడల్లో శ్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన 1050 ఎకరాల భూమిని కేటాయించడం స్వాగతించదగ్గ విషయమన్నారు. సమావేశంలో దళిత నాయకులు కె.రాంగోపాల్, ముంజేటి కృష్ణ, ఎం.సూర్యనారాయణ, శ్రీనివాస్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

జలుమూరు: కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కార్యవర్గం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అధిక ఫీజులు వసూలు చేస్తూ చదువుకున్న విద్యార్థులకు ఒత్తిడి చేసి మరీ పుస్తకాలు, యూనిఫామ్ పాఠశాలలోనే కొనుగోలు చేయమని తల్లిదండ్రులపై భారం వేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నరసన్నపేట నియోజకవర్గం ఐవైఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్.సాంబశివరాజు, కార్యదర్శిగా జి.కర్ణ వీరుడు, సహాయ కార్యదర్శులుగా ఎ.రాము, బి.ఆమోస్, ఉపాధ్యక్షులుగా ఎం.శ్యామ్, కె.నూకరాజు, కోశాధికారిగా చాణిక్యను ఎన్నుకున్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి- పలాస

రాష్ట్రంలో వైసిపి పాలన అధ్వానంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 11 వార్డులో టిడిపి ఆధ్వర్యాన భవష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని అన్నారు. కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నయన్నారు. రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రి కావాలన్నారు. మహానాడు వేదికగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివారించారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, నవీన్, కొవ్వూరు సురేష్, జోగ మల్లి, డొక్కరి శంకర్, ఆత్మారావు పాల్గొన్నారు.



భవిష్యత్ గ్యారెంటీలో పాల్గొన్న బాబూరావు

వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని టిడిపి గ్రామ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆళ్ల వెంకటరావు, వడ్డీ యాదగిరి (దాలయ్య) అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్లలో గురువారం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘుపాత్రుని సుదర్శనరావు, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎర్ర వెంకటరావు, కోశాధికారి ఎస్.విశ్వనాథం పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి- సోంపేట

మహిళలంతా స్వసక్తితో ఆర్థిక స్వాలంబన సాధించి, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని సోంపేట క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ కె.మోహనరావు అన్నారు. సోంపేటలో సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, పలాస, వజ్రపు కొత్తూరు మండలాలకు చెందిన మహిళ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ప్రధానమంత్రి వన్ క్లియర్ ప్రోగ్రాం కింద ముద్ర వ్యక్తిగత బ్యాంకు రుణాలు అందజేయడమే లక్ష్యంగా ఈ



సోంపేట : మాట్లాడుతున్న మోహనరావు

కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు ఇంటి వద్ద చిరు వ్యాపారాలు చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించేందుకు చేయూత అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తూరు : మహిళలు ఆర్థికంగా ఎదగాలని నియోజకవర్గ వైసిపి నాయకులు లోతుగెడ్డ తులసీవం ప్రసాదరావు అన్నారు. స్థానిక రామాలయంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం చేయూత, భరోసా వంటి పథకాలు అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్.కన్నయ్య, ఎంపిపి ప్రతినిధి సవర రమేష, గేదెల మన్మథరావు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న దివాన్

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఆమదాలవలస: గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ పి.కె.దివాన్ అన్నారు. మండలంలోని గాజుల కొల్లివలస లే అవుట్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణ కాలనీల నిర్మాణాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. లక్ష్యసాధనకు అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను అనుసరించి నిర్మాణాలను లబ్ధిదారులతో అధికారులు పూర్తి చేయించాలన్నారు. గృహ నిర్మాణాలపై అధికారులకు పలు సూచనలు సలహాలను అందించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ నక్క గణపతి, డిఇ కె.వి.డి.నాగేశ్వరరావు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

మెళియాపుట్టి : మండలంలోని పూలసార, చిన్ననీలాపురం, అచ్చినాపురం పాఠశాలలను ఎంఇఒ పద్మనాభం గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని, పాఠశాలల పరిశుభ్రత, రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి వంట కార్మికులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడి

ప్రజాశక్తి- పలాస

ఖరీఫ్ సమయంలో విత్తనాలు వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ ఎడిఎ ఎల్.మధుసూదనరావు అన్నారు. మండలంలోని లొద్దభద్ర పంచాయతీ పరిధిలోని పొత్రియలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన గురువారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీ వరి విత్తనాలకు ఆరు గ్రామ్స్ సూడోమోనస్‌తో విత్తని శుద్ధి చేయడంతో వరి నారుమళ్లలో తెగుళ్ల పురుగులు ఆశించకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. పురుగు మందుల స్ప్రే చేసిటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. గాలి వీస్తున్న



అవగాహన కల్పిస్తున్న ఎడిఎ మధుసూదనరావు

దిశకు ఎదురుగా పురుగు మందులు స్ప్రే చేయరాదన్నారు. చేతులకు గ్లౌజులు వేసుకోవాలని, పురుగు మందులు చెప్పిన మోతాదులో మాత్రమే కలిపి పిచికారీ చేయాలన్నారు. కంది విత్తనాలను పొలం గట్టుపై వేయడం ద్వారా ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిల్లి పోలరావు, ఎఇఒ పాపారావు, ఇందిరా, రైతులు మల్లేష్, గున్నయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



పలాస : అవగాహన కల్పిస్తున్న చంద్రశేఖర్

పాడి రైతులకు అవగాహన

ప్రజాశక్తి- పలాస

పాడి పశువులకు పౌష్టికాహారం పెట్టడం ద్వారా రుచికరమైన, నాణ్యమైన పాలు అందిస్తుందని పశు సంవర్ధకశాఖ ఎడి పోతనపల్లి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని బొడ్డపాడు, సువర్ణపురంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యాన పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా గురువారం పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పాడి రైతూ కనీసం 25 నుంచి 30 సెంట్ల మేర పశుగ్రాసం ఉత్పత్తి చేసుకోవాలన్నారు. పాలను విక్రయించడం ద్వారా రైతుకు మంచి ధర లభిస్తుందన్నారు. నీటి సౌకర్యం ప్రకారం ప్రతి పాడి రైతూ సీజనల్ బహువార్షిక పశుగ్రాస గడ్డిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

కోటబొమ్మాళి: నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రీయ పద్ధతుల్లో పశువులకు మేమినట్లయితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని కోటబొమ్మాళి పశు వైద్యసహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోకనాథం అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చీపుర్లపాడ పంచాయతీ ఊడికలపాడులో పశువైద్య అధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్‌తో కలిసి పాడి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు అప్పన్న, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి, పశుసంవర్ధక సహాయకుడు కూటికుప్పల ముకుందరావు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి

పాతపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళగిరి ప్రధాన కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గ టిడిపి నాయకులు మామిడి గోవిందరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం లోని సమస్యలను తెలియజేస్తూ పార్టీ స్థితిగతులను చంద్రబాబుకు వివరించారు. అలాగే రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోవిందరావు



ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ లక్ష్మి

కంకర అక్రమ తరలింపు

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పెద్దకొండ నుంచి అక్రమంగా కంకరను టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సర్పర్ కళింగపట్నం లక్ష్మి కోరారు. ఈ మేరకు తహశీల్దార్ జాలారి చలమయ్యను గురువారం కలిసి ఫిర్యాదు చేశారు. పంచాయతీ నుంచి ఎటువంటి తీర్మానం లేకుండా విశ్వసముద్ర గ్రూప్ వారు అక్రమంగా కంకర తరలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి విశ్వసముద్ర గ్రూపుకు ఏమైనా అనుమతులు ఉంటే పంచాయతీ కార్యాలయానికి అందజేయాలని కోరారు. ఈమెతో పాటు వైసిపి నాయకులు కళింగపట్నం అప్పారావు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కవిటి: మండలంలోని మణిక్యపురం 11 కెవి ఫీడర్, ఆర్‌డబ్ల్యుఎస్ 11 కెవి ఫీడర్స్ పరిధిలోని రహదారి మార్గంలో ఉన్న పాత విద్యుత్ పోల్స్ తొలగించడంలో భాగంగా శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పలాస ఇఇ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీటి పరిధిలోని వరక, కుసుంపురం, బల్లిపుట్టుగ, మణిక్యపురం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టెక్కలి రూరల్ : టెక్కలి అదిఆంధ్రావీధి 33/11 కెవి సబ్ స్టేషన్‌లో అదనపు పిటిఆర్ 33 కెవి హెచ్‌వి విసిబి ఏర్పాటు చేస్తున్నందుకు శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపుదల చేయనున్నామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలు

టెక్కలి : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా 2023-24లో డిగ్రీలో ప్రవేశం పొందేందుకు నోటిపికేషన్ విడుదల చేశామని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో-ఆర్డినేటర్ ఎ.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ, బికాం, బిఎస్‌సి కోర్సుల్లో చేరానుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ఫిజులు చెల్లించుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా మీసేవా కేంద్రాల్లో, ఎపి ఆన్‌లైన్‌లో ఫిజులు చెల్లించాలన్నారు. ఇంటర్, డిప్లమో చేసిన వారు అర్హులన్నారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

పలాస : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌డిఒ టి.సీతారామ్మూర్తిని గురువారం కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్నారని, వారికి మౌలిక వసతులు కరువయ్యాయని మండిపడ్డారు. తాగడానికి నీళ్లు కూడా లేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో పవన్, ధను పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం విస్తరించాలి

కొత్తూరు : రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపచేయాలని ఎడిఎ రాజగోపాల్ అన్నారు. మండలంలోని కలిగాంలో గురువారం నిర్వహించిన గులిగి రాగి నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గులిగి రాగి వేస్తున్న రైతులు జాబితాను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో 50 మంది రైతులు గులిగి రాగి విధానం చేస్తున్నట్టు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. అలాగే పొలం గట్లపై కంది పంట వేయాలని సూచించారు. అలాగే కొర్రల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పూర్ణిమ, చిన్నమ్మి, గోవిందరావు, ముఖలింగం పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలని వినతి

ఇచ్ఛాపురం : పట్టణంలోని బెల్లుపడ వద్ద ఉన్న కోటేరు చెరువు ఆక్రమణకు గురైందని, సమగ్ర సర్వే చేపట్టి ఆక్రమణలను తొలగించాలని రైతులు, పెద్దలు కోరారు. ఈ మేరకు డిటి గురుప్రసాద్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 ఎకరాల విస్తీర్ణం కలిగిన కోటేరు చెరువు ఆక్రమణలకు గురైందన్నారు. ఈ చెరువు అభివృద్ధికి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా పనులు చేపట్టాలని కోరారు. ఈ చెరువు నీటి వల్ల ఉప్పాడ వీధికి చెందిన రెండు వందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. డిటిని కలిసిన వారిలో ఆసి చిరంజీవిరెడ్డి, దొరబాబురెడ్డి, కూర్మారెడ్డి, పిలక సంతోష్‌రెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, ఉప్పాడ చిన్నబాబు, దుర్గాసి పాపారావురెడ్డి, అనపాన పీతాంబరెడ్డి, నీలపు నారాయణ, లీలారాణి, బల్ల ప్రకాష్ ఉన్నారు.

మురపాక ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

లావేరు : మండలంలోని మురపాకలో రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉప సర్పంచ్ ఎన్నికరి టర్నింగ్ అధికారి వి.విశ్వేశ్వరరావు గురువారం నిర్వహించారు. 1వ వార్డు సభ్యులు కోరాడ అప్పమ్మ ఉప సర్పంచ్‌గా వడ్డి సూర్యకుమార్‌ను ప్రతిపాదించారు. 5వ వార్డు సభ్యులు మజ్జి శ్రీను బలపరిచారు. మిగిలిన వార్డు సభ్యులు చేతులు ఎత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నిక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల నాగమణి, మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసరావు, ఎంపిడిఒ కుప్పిలి సురేష్ కుమార్, కార్యదర్శి కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆనందబాబు

టిడిపితోనే బిసిల అభ్యున్నతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమైందని, నాలుగు దశాబ్దాల పాటు బిసిల పార్టీగా టిడిపి పనిచేస్తోందని పార్టీ బిసి రాష్ట్ర సాధికార కమిటీ ఉపాధ్యక్షులు గొల్లపల్లి ఆనంద్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని ప్రయివేటు హోటల్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల బిసి సాధికారిత కమిటీల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు తీవ్ర అణచివేతకు గురవుతున్నారని అన్నారు. హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దౌర్జన్యాలు, భూదందాలతో బడుగు బలహీన వర్గాలపై దాడులు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారన్నారు. సమావేశంలో కళింగ వైశ్య సాధికారిత కమిటీ చైర్మన్ బోయిన గోవిందరాజులు, నాయకులు కోరాడ హరిగోపాల్‌లు, ముళ్ల సురేంద్ర, తమ్మన విజయకుమార్, గోత్రం నూకరాజు, దామోదర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్ పరామర్శ

కవిటి: మండలంలోని కపాసుకుద్దిలో సముద్రంలో ఇటీవల బోటు బోల్తాపడి బడే ఢిల్లేష్ మృతి చెందిన విషయం విదితమే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ మృతుడి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. మృతుడు భార్య, పిల్లలను ఓదార్చి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే...

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకాకుళం నియోజకవర్గం పరిదిలోని గార మండలం బందరువానిపేట, కళింగపట్నం తదితర గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి గురువారం పరామర్శించారు. ఇటీవల సముద్రంలో వేటకు వెళ్లి బోటు బోల్తా పడి మృతి చెందిన లక్ష్మయ్య, గణపతి కుటాంబాలను పరామర్శించి ఓదార్చారు. అలాగే కళింగపట్నంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులనూ పరామర్శించారు. ఆమెతో పాటు మండల టిడిపి నాయకులు పొట్నూరు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు లోపింటి రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, తెలుగు యువత మండల అధ్యక్షులు మల్ల నర్సింగరావు, టిడిపి జిల్లా మత్స్యకార సంఘ సభ్యులు దుమ్ము సందయ్యా ఉన్నారు.

కమిటీ నియామకం మోసం

టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు అవసరమయ్యే 12వ పిఆర్‌సి కమిటీ నియామకం భూటకమని, కేవలం మోసగించడానికే కమిటీ నియామకమని ఎపిటిఎఫ్ మండలశాఖ గౌరవ అధ్యక్షులు, జెఎసి మాజీ కార్యదర్శి గున్న ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11వ పిఆర్‌సి బకాయిలే ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఇప్పటి వరకు బకాయిపడిన డిఎలను మంజూరు చేయకుండానే... 12వ పిఆర్‌సి పేరుతో ఉద్యోగులను మోసపుచ్చడానికి చేస్తున్న యత్నమని అన్నారు. మన్మోహన్‌సింగ్ నియామకం చేశామని చెప్పడం ఎన్నికల ముందు ఉద్యోగులను మోసం చేయడానికేనని అన్నారు. ప్రభుత్వ మాయమాటలు విని ఉద్యోగులు మోసపోవద్దని కోరారు.

కాలువ పనులు వేగవంతం

రణస్థలం: మండలంలోని కొండములగాంలో ప్రధాన కాలువ పనులు వేగవంతమవుతున్నాయనిఎంపిటిసి ప్రతినిధి రెడ్డి వాసుదేవరావు తెలిపారు. ఈ మేరకు గురువారం కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పనులు మండల నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అయితే ప్రధాన కాలువ కావడంతో నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కాలువ పనులు 130 మీటర్లు మేరా వేయాల్సి రావడంతో రూ.3 లక్షలు నిధులు చాలడం లేదని, మరో రూ.లక్ష అవసరం అవుతుందని తెలిపారు.

పంచాయతీ ఆదాయాన్ని పెంచాలి

టెక్కలి : మండలంలోని అక్కవరం పంచాయతీ కేంద్రాన్ని టెక్కలి డివిజనల్ పంచాయతీ విస్తరణాధికారి ఎల్.వి.రమణ గురువారం తనిఖీ చేశారు. ఈ మేరకు కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు పన్నులు వసూళ్ల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ ఆదాయం పెరగడానికి గల కారణాలను సూచించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన నిర్వహణ గురించి అడిగి తెలుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సేంద్రీయ ఎరువుల తయారీపై శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పంచాయతీ



కొబ్బరి మొక్కను నాటుతున్న రమణ

కార్యాలయ ఆవరణలో కొబ్బరి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్నూరు భూలక్ష్మి, అప్పలనాయుడు వార్డు సభ్యులు నాగభూషణం, విఆర్‌ఒ, కార్యదర్శి, హరిత రాయబార్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరసవల్లి అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి నగరానికి చెందిన దేవీ గ్లాస్ కాన్సెప్ట్స్ ఎండీ కె.అప్పారావు, పార్వతీదేవి దంపతులు రూ.లక్ష విరాళంగా అందజేశారు. గురువారం ఆలయాన్ని సందర్శించిన వారు స్వామివారి సేవల్లో పాల్గొన్నారు. అనంతరం ఇఒ వి.హరిసూర్యప్రకాష్‌ను కలిసి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలిశంకరశర్మ, పాలక మండలి సభ్యులు ద్వారపు అనురాధ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్.చక్రవర్తి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

స్వామి వారి కళ్యాణం

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలోని అనివేటి మండపంలో సామివారి కళ్యాణం నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు ఈ వేడుకలను నిర్వహించారు.



వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- పలాస

తాము నిరంతరం ఆటో, టాటా మ్యాక్స్ నలుపుతూ జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం ఇస్తానుసారంగా టాక్స్ పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలాస, మెళియాపుట్టి మండలాల ఆటో యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాశీబుగ్గ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాక్స్‌లు పెరగడం ద్వారా వాహనాలు నడపలేకపోతున్నామని అన్నారు. గతంలో టాక్స్ రూపంలో ప్రతి మూడు నెలలకు రూ.6,030లు చెల్లించే వాళ్లమని, ప్రస్తుతం రూ.7,650 లు చెల్లిస్తున్నామని అన్నారు. తక్షణమే పెరిగిన టాక్స్‌లను తగ్గించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో జి.కృష్ణారావు, అర్జున్, రవి కుమార్, డి.శ్రీనివాసరావు, తిరులమరావు, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

70 శాతం రీ సర్వే పూర్తి

ఇచ్ఛాపురం : మండలంలోని 70 శాతం సమగ్ర సర్వే పూర్తయిందని తహశీల్దార్ మీనాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బూర్జపాడు పంచాయతీలో డ్రోన్ అవ్వకపోవడంతో జాప్యం ఏర్పడిందన్నారు. ఇప్పటి వరకూ గ్రౌండ్ కంట్రోల్ పాయింట్, మ్యాపింగ్ పూర్తి చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. రత్తకన్న జగనన్న లే అవుట్‌లో న్యాయ పరమైన చిక్కులుపై కౌంటర్ దాఖలు చేసినట్లు తెలిపారు. రేషన్ సరుకుల సక్రమంగా పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈమెతో పాటు సర్వేయర్ తవిటినాయుడు ఉన్నారు.



మీనాదేవి, తహశీల్దార్

ఎస్‌కెసిజి కళాశాలలో యువజనోత్సవాలు

పర్లాకిమిడి : పర్లాకిమిడిలోని ఎస్‌కెసిజి కళాశాలలో గురువారం ఘనంగా యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కలెక్టర్ స్మృతి రంజన్ ప్రధాన్ పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న కృష్ణచంద్ర గజపతి మహారాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పట్టనంలోని ప్రయివేటు ఆస్పత్రులను పరిశీలించారు. ఆస్పత్రుల్లో బిఎస్‌కెవై కార్డులు ఎలా పనిచేస్తున్నాయో స్వయంగా పరిశీలించారు.